# దీపావళి అభివందనలు

శ్రీ సత్యనారాయణ శ్రీవాత్సవ

ఈ దీపావళికి మాయత్తవారిఊరు వెళ్ళవలసింది.

ఎప్పటిలాగు పిలుపు వచ్చింది. ఇదివరకంటే మన ప్రాంతాలలో ఉన్న కారణంచేత, వాళ్ళు పిలవడంలోనూ విశేషంలేదు; నేను వెళ్ళడంలోనూ విశేషంలేదు. మనప్రాంతాలు వదలిపెట్టి దూరదేశంలో ఉద్యోగం చెయ్యడం కొత్తకాపురం పెట్టడం తొలిసారి. ఢిల్లీవంటి మహా పట్టణంలో ఇల్లు దొరకడమే చాలకష్టం. అందులో శరణార్థులు మితిమీరి పోయిన తర్వాత యెక్కడకొంచెం చోటువంటిది కనిపించినా అది రాజభవనం అయిపోయింది. మొదట్లో నేనెంత ప్రయత్నం చేసినా వసతి దొరకలేదు. హోటలులో కాలక్షేపంచేసి చాతుర్మాస్యాలూ గడపిన మీదట ఏదో అదృష్టవశాన ఆయిల్లు తటస్థపడింది. ఢిల్లీలో ప్రత్యేకంగా యిల్లుదొరకడమనేది అసంభవమే. ఎన్నో పుష్కరాలనుంచి కాపురం ఉంటే తప్ప ప్రభుత్వంవారిచ్చేయిళ్ళు దొరకవు ఏయేటికాయేడు వేలకొద్దీయిళ్ళు సర్కారు ఉద్యోగులకోసం కట్టూ ఉన్నప్పటికీ యీబాధతప్పదు. అందుచేత స్వయంగా స్వగృహభాగ్యం పొందలేక పోయినప్పటికీ మరొకరి గృహంలో ముష్టిలోముష్టి వీర ముష్టి అడగవచ్చు చాలమంది ఇళ్ళురానివాళ్ళు అలాగే కాలక్షేపం చేస్తున్నారు గృహయోగం కలిగిన అదృష్టవంతులు తమయింటిలో కొద్ది భాగం యితరులకు అద్దెకిచ్చి గృహదాన మహాపుణ్యఫలం పొందుతూ ఉంటారు. డబ్బుతీసుకోలేకమాత్రం అలాంటివసతి యిచ్చేది ఎవరు? అందుచేత ఆరోజుల్లో (ఇప్పటికీ ఆమాట నిజమేమో)గృహదానం- గోదానం భూదానం మొదలయిన అన్నివిధాలపుణ్యాలనూ మించిపోయింది. ఇంతకీ చెప్పవలసినమాట యేమిటంటే నావిషయంలో అటువంటి పుణ్యం మణి అయ్యరుకి దక్కింది.

ఆక్షణం వరకు అతనిముఖం నేనెరుగను. నాముఖం అతను ఎరగడు. ఆరాజధాని నగరంలో పొట్టపోసికోవడానికి స్వస్థలం విడిచి వచ్చిన అనంతకోటి ప్రవాసుల్లో అతనొకడు. నేనొకణ్ణి. అదే మా ఇద్దరికీ చుట్టరికం. అయితే 'మణి' ఢిల్లీకి పాతకాపు నేను కొత్తవాడిని; అప్పటికి పదిమాసాలు వుండినా అదికొత్తలోనేలెక్క; పదేళ్ళనించి కాలక్షేపం చేస్తూ ఇళ్ళుదొరకనివాళ్ళు ఎంతరు లేరు కనక!!

కాకతాళీయంగా 'మణి' నాకు తటస్థపడ్డాడు. దేనికైనా మనపెద్దలు యోగం ఉండాలి అంటారు అందుకేనేమో హోటలులో భోజనంచేసి వరండాలో తిరుగుతున్నాను. 'అప్పా' కనిపించాడు. అలాగని పట్టి అరగంట లెక్చరు దంచాడు

'అప్పా' చాలా అసాధ్యుడు. పత్రిక ఆఫీసులోనో ఎక్కడోపని - కాని ద్వైపాద్య విజ్ఞాన సర్వస్వం అతనికి తెలియని సంగతి అంటూ లేదు. ప్రధానమంత్రి ప్రయాణవివరాలు లగాయతు ప్రక్కయింటి ముసలివాడి పడుచు పెళ్ళాంవరకూ అతనికి ప్రసంగ విషయాలే. ఆప్రసంగ వంత

త్వంలోనే చెప్పాడు అయ్యాసామి నాలుగుమాసా లు సెలవుమీద వెళ్తున్నాడని. 'అయితే' అతని ఇల్లు ఎవరికిస్తాడో కనుక్కోవాలోయ్' అని నేను అప్లికేషన్ పెట్టుకున్నాను. "అతనికి ఇల్లు ఒకటి ఉన్నది ఏమిటి ఇవ్వడానికి" అని అప్పా అన్నాడు.

'ఆ ఉన్న అర్ధభాగమేనయ్యా!" అని నేను తిరిగి నా అప్లికేషన్ సమర్థించు కొన్నాను.

'అతను ఖాళీచేస్తున్నాడా యేమిటి? సామాను అవీ అలాగే ఉంచి వెళ్లిపోతాడు.' అని అప్పా చెప్పాడు.

'ఎలాగ వెళ్తేనేం? పరిచయం చెయ్యవల సింది' అని మళ్లీదరఖాస్తు పెట్టుకున్నాను.

మర్నాడు ప్రొద్దుట- అనుకున్న ప్రకారం అప్పా నేనూ 'అయ్యాసామి' యింటికి వెళ్లాం. అతడు చాలా పరిచయస్థుడే. ఎన్నోసారులు పుస్తకాలు గురించి సినీమాలు గురించి మేము వాగ్వాదాలు చేసుకునేవాళ్ళం. జ్యోతిష్కంలో నాకున్న ప్రవేశంసంగతి కూడా అతనికి తెలుసు. ఎప్పుడో అతగాడి జాతకంచూచి చెప్పానట కూడాను ఐదిరి అవుతుందని. చెప్పినమాట నిజ మైనందుకు సంతోషించి నాకావేళ ఫలహారం అతియిచ్చి పెద్ద అట్టహాసం చేశాడు.

అప్పుడే వారు ఆయింటియజమాని 'మణి' అయ్యరుతో పరిచయం చేశాడు చివరకి నా దర ఖాస్తుమాట చెప్పగానే వాళ్లు ఇద్దరూ వేసిన లక్షలకొద్దీ యక్షప్రశ్నలకు సమాధానం చెప్పవలసి వచ్చింది. ఆప్రశ్నల పరీక్షలో గడతేరిన తర్వాత వాళ్లు కోరిన అన్నిషరతులకీ ఒప్పుకున్నాను. ప్రస్తుతం'అయ్యాసామి'నాలుగుమాసాలుమాత్రమే వెళ్తున్నాడు. తరవాత వెంటనే తిరిగి వచ్చివేస్తే వచ్చివెయ్యవచ్చు. అప్పుడు నిర్మొహమాటంగా ఖాళీచేసి నిల్చున్నపాటున పోవాలి. అతను అడి గిన అద్దె రు 40 లు ఆ ఒక్కగదికే ఇవ్వాలి. "అయ్యాసామి' సామాను అంతకాలం అలాగే చిన్నస్టోరురూములో ఉంటుంది. అదిజాగ్రత్తగా చూడటం అటుంచి అతను కోరినప్పుడు పదరు సామాను నా స్వంతఖర్చులమీద అతనికి భద్రంగా చేరేటట్టు పంపించాలి. భార్యతో కాపురంచేస్తే తప్ప యింటిలో ప్రవేశించడానికి వీలులేదు. భార్య తప్ప మరెవ్వరూ వుండకూడదు. ఆ స్నానాల గదిలోనే బొగ్గులపొయ్యిమీద వంట చేసుకోవాలి తప్ప వేరే వంటగది యివ్వరు. అసలే నిలువ నీడలేనివాడికి యిది ఇంద్రభవనంలా కనిపించింది వాళ్లుచెప్పిన అన్నిషరతులకీ అంగీకరించాను.

"అయ్యాసామి" వెళ్ళిపోతూ మళ్లీ 'మణి'కి నన్ను వప్పగించి "ఇతడు పెద్దమనిషి అలాంటి యిలాంటి ఆంధ్రవాళ్ళలాంటి వాడుకాడు, అరవం బాగామాటలాడుతాడు" అని యెన్నెన్నో నన్ను గురించి బాగాచెప్పాడు. ఆవేళ మణిఅయ్యరు వాళ్ళ గదిలోకి తీసుకొనివెళ్లి కాఫీఅదీయిచ్చాడు. ఎంతోబాగుంది అని మెచ్చుకున్నాను. "అయ్యరు వాళ్ళజాతకంచూచి పిల్లలు ఎపుడు పుడతారో చెప్పు" అని అయ్యాసామి హాస్యం చేశాడు. అప్పుడు తెలిసింది 'మణి'కి పిల్లలు లేరని. మణి వయస్సు ముళ్లినవాడే, నలభై యేళ్లు పైమాటగాని తక్కువఉండదు. అతని యిల్లాలు మాత్రం పదు ద్దనంలోనే ఉన్నట్టు కనిపించింది. మహా ఉంటే పాతికేళ్లు ఉంటాయి. తెల్లని గుండ్రని ముఖం, మెరుస్తూ విప్పారిన నేత్రాలు, ఆమె కళ్లలాగే చెవులలోని రవ్వల కమ్మలుకూడా ధగధగలాడు తూ తొలిసారి చూచినవాళ్ళకు వింతగొల్పుతూ ఉంటాయి. తొలిచూపులోనే గ్రహించాను ఆమె చాలా తెలివైనదీ చురుకైనదీ అని.

ఆమెతోపోలిస్తే "మణి" చిలుక ముక్కుకి దొండపండులాగే ఉంటాడు. చప్పిదవళ్ళు జుట్టుముడీ, మాసినగడ్డం. ముడతలుపడిన నెన్నుదురూ వాడున్నూ. కోసుగా సన్నంగా ఉన్న వాడి ముక్కుచూస్తే లెకల్లో గొప్పదిట్ట అని చప్పునస్ఫురిస్తుంది. అందుకే "మణి" అయ్యరు పెద్ద అకౌంటెంటుగా సెక్రటరి

మేడలో ఉద్యోగం చేస్తున్నారు. ఇంకా పైకి పోవడానికి అవకాశాలు ఉంటాయి. అతని కుతూహలంచూచి ఆశ్చర్యం వేసింది. జాతకం విప్పాను. రాశికుండలిమాస్తే సంతానయోగం ఉన్నట్టు ఎక్కడాకనిపించలేదు. ఆయువాంశలో పరిశీలించిచూస్తే ఇక్కడ కనిపించిన గ్రహపీడలూ అవీ అక్కడలేవు. చూచి అతని పూర్వ జీవిత విశేషాలన్నీ పూసగుచ్చినట్టు చెప్పాను. అవన్నీ అక్షరాలా యదార్థమైనందుకు అతను మరింత ఆశ్చర్యపోయాడు. అపుడే తెలిసింది, అతని వివాహంకూడా చాల ఆలస్యంగా జరిగినట్టు. ఆపిల్లకూడా రంగూన్‌నుంచి వచ్చివేసిన మరొక రైల్వేఅధికారి కూతురట. చాలకాలం వరకు వివాహంకాక అలాగే ఉండిపోతే ఆఖరికి ఇతనికి వివాహం అయిందట. కాని అంత కాలం అవివాహితగా ఉండడానికి కల అవలక్షణాలు ఆమెలో కనిపించలేదు. ఆమెజాతకం ఉన్నదాఅని ప్రశ్నించి అదికూడా చూచాను. అందులో తెలిసింది తప్పక సంతానయోగం ఉన్నట్టు. ఆమాట చెప్పగానే ఆదంపతులు ఇద్దరికీ చాల ఆనందం కలిగింది. నామాటలన్నీ తలుపు సందులోంచి మీనాక్షి వింటూనేఉంది. ఆ జాతక ప్రభావం వల్ల మొత్తంమీద నాకు ఇల్లుదొరికింది. వెంటనే మావాళ్ళను పిలిపించి కొత్తకాపురం పెట్టాను. అలాగ ఒక సంవత్సరంపైగా గడచిపోయింది. "మణి"కీ నాకూ మంచిస్నేహం కలిగింది. ఇంట్లో ఆడవాళ్లు కూడా ఒకయింటి కోడళ్ళలాగ కలిసి మెలిసి అన్యోన్యంగా ఉండేవారు. ఏ సినిమాకువెళ్లినా బజారుకివెళ్లినా, ఏంచూచినా ఏంచేసినా మా ఉభయ దంపతులమూ కలిసి వెళ్తూ ఉండేవాళ్ళం. ఏమీ ఎరమరికలేకుండా స్నేహం కలిసిపోయింది. ఇలాగ సాగిపోతూ ఉంది.

ఇంతలో దీపావళి సమీపించింది. మాఆవిడకు నెలతప్పినట్టు అంతకుముందే అనుమానం కలిగింది, దానికితగినట్టు వాళ్ళయింటివద్దనుంచి దీపావళికి పంపించ వలసిందని ఉత్తరంవచ్చింది. ఒకనెలరోజులు ముందైనప్పటికీకూడా పిల్లల్ని మన దేశం వెళ్లేవాళ్లుంటే వాళ్ళకూడా మా ఆవిడను పంపించివేశాను. ఈలోపున నేను సెలవు పెట్టాను. కాని - నాచోటులో మరొకరు వస్తే తప్ప సెలవు ఇవ్వడానికి వీలులేదన్నారు దానికి తోడు నాతో పనిచేస్తున్న మరొక అతనికి అదే సమయంలో పెద్దజ్వరం వచ్చి ఆఫీసుకి రావడం మానివేశాడు. అందుచేత అతని పనికూడా నేనే చేస్తూఉండవలసి వచ్చింది. నాదీపావళి ప్రయాణం ఆగిపోక తప్పనిసరి అయింది.

ఆరెండుమాసాలనించీ హోటలులోనే భోజనం. ఎప్పుడైనా ఉదయం—'మణి' అయ్యరు కాఫీ ఫలహారం యిస్తూ వుండేవాడు. ఆ కబురూ, ఈ కబురూ చెప్పుకొనేవాళ్ళం జ్యోతిషం ప్రసక్తి వచ్చి నీవు చెప్పిన సంతానయోగం ఇంకెప్పుడు వస్తుందో చెప్పు అని నన్ను రెట్టించి రెట్టించి ప్రశ్నించేవాడు. 'తొందరపడకు త్వరలోనే అవుతుంది' అని చెప్పి సమాధానం చెప్పేవాడివి. అతను నొక్కి-నొక్కి అడుగుతూఉంటే, మీనాక్షి ముసిముసి నవ్వులు నవ్వుతూ ప్రక్క గదిలోంచి దీక్షగా చూస్తూఉండటం కనిపించేది.

దీపావళి—లోకాని కంతకీ పండుగయినప్పటికీ అరవవాళ్ళకు మరీ పెద్దపండుగ. మణి అయ్యరుకి పండుగయినా, పర్వమయినా ఒకటే. అతనికి ఆఫీసే సర్వస్వం, ఈ సంవత్సరంకాదు—ఏ సంవత్సరమూ సెలవుపెట్టి దీపావళికని మామగారి యింటికి వెళ్ళలేదు. వాళ్ళ మామగారు రైల్వే అకౌంట్సులో కలకత్తాలో పని చేస్తున్నాడు అతనికి మీనాక్షి ఒక్కత్తే కూతురు కాదు. మీనాక్షి అతన్ని పెద్దభార్య కూతురు పెద్దభార్య చచ్చిపోయినతర్వాత మళ్ళీ పెళ్ళిచేసుకున్నాడట. ఆమెవల్ల సంతతి చాల కలిగిందట. అందుచేత ఏటా ఒక పట్టుచీర తండ్రి పంపిస్తాడు తప్ప-కూతురంటే ఎక్కువ

ప్రశ్నలేదు. మీనాక్షి అందుకనేనేమో - ఎప్పుడూ జాలిగా దీనంగా ముఖంపెట్టి చూస్తుంది.

తనను అభిమానించేవాళ్లు ఈ లోకంలో ఎవ్వళ్లూ లేనట్టు ఆమె తలంపు. అందుకని - ఆమె భర్త 'మణి' అయ్యరు ఆప్యాయంగా చూడరని భావించకూడదు ఆవిడకు ఏమీ లోటు చెయ్యడు. తిండి, బట్ట, నగలు అన్నీ కోరినట్టు జరుపుతూనే ఉంటాడు. ఎటొచ్చీ, ఇంట్లో ఏం ఖర్చుపెట్టినా అణాపైసలతో అకౌంటువేసి చూపాలి. అది వాళ్ళకు అలవాటు. అందుచేత ఏమంత కష్టంగా భావించిఉండదు. కాని మీనాక్షి జీవితంలో ఏదో లోటున్నట్టు కనిపిస్తూనే ఉంటుంది. వాళ్ళ దాంపత్య జీవనం ఏమంత సుఖంగా ఉన్నట్టు తోచదు. మీనాక్షి తన పుట్టు పూర్వోత్తరాలన్నీ మా ఆవిడతో చెప్పేది అది విని విననట్టు నేనంత శ్రద్ధచేసేవాడిని కాను. మీనాక్షికి పిల్లలు లేరన్నలోటు ఒకటి చాల పీడిస్తూ ఉన్నట్టు ఆమె చూచినపుడు స్పష్టంగా తెలిసేది. పెళ్ళి అయి ఎనిమిదేళ్లు దాటిందట. ఇంతవరకు బిడ్డలు కలగకపోతే సగం చెంప నెరసిపోయిన తర్వాత పుట్టారా అని అనేదట. పైగా అప్పుడప్పుడు మీనాక్షికి - హిస్టీరియా జబ్బుతో ఫిట్టువస్తుంది. మేము ఉండగా మూడు సార్లు వచ్చింది. మా ఆవిడ సపర్యచేసి స్పృహ లోకి తీసుకొచ్చింది. ఆ జబ్బువల్లనే వాళ్ళ యింటిలో సగం అద్దెకు యిచ్చింది. తరవాత తెలిసింది నాకీ సంగతి.

మా ఆవిడ ఉన్నంతకాలం మీనాక్షి వైపు నేనెప్పుడూ శ్రద్ధగా గమనించలేదు. వెళ్ళిపోయిన తర్వాతకూడా ఏమీ పరికించలేదు. ఎప్పుడోపోయి రాత్రి పదిగంటలకు వచ్చి - తలుపు బిగించుకొని పడుకోవడం తప్ప, వాళ్ళ జోక్యమే నాకు లేక పోయేది. ఎప్పుడైనా కాఫీవేళ - ప్రొద్దుట 'మణి' పలకరించేవాడు. రాజకీయాలు, ధరలు, ఉద్యోగాలు, ఆఫీసులు వీటి సంగతి ముచ్చటించుకొనే వాళ్ళం. దీపావళి వాళ్ళకు ఒకరోజుముందే వస్తుంది. ఆవేళ అభ్యంగన స్నానాలుచేసి - తర్పణం అదీ చేస్తారు. అటువంటివి మాకు లేవా అని అడిగితే మణికి - మాకు అమావాస్య పూట తర్పణంపెట్టే ఆచారంలేదని చెప్పవేశాను. చతుర్దశిరోజునే నన్ను భోజనానికి పిలిచారు. తర్పణాలు అవీ ఉన్నరోజున ఇతర బ్రాహ్మణులతో భోజనం ఎందుకని నేనే వద్దన్నాను. అభ్యంగనసంమాత్రం నౌకరు కుట్టివాడి సహాయంతో మీనాక్షి కాచియిచ్చిన వేడినీళ్ళతో ఆవేళ చేశాను.

మీనాక్షి ఆవేళ - వాళ్ళనాన్న పంపిన పట్టు చీర కట్టుకున్నది. పెద్దజరీతో మెరుస్తూఉన్న ఆ కోయంబత్తూరుచీర మీనాక్షికి చాల అందంగా ఉంది. ఆమె చామన చాయ శరీరానికి ఎఱ్ఱని కెంజాయిని దిద్దితీర్చినట్టు సరిపోయింది. ఆమె అందం ఎవరూ పరికించరు కాని – మీనాక్షి నిజంగా అందమైన మనిషే ఆమె భర్తయినా ఎంతసేపూ అక్కౌంట్లతోనే కాలక్షేపం చేస్తాడు. ఆఫీసులోచేసిన చాకిరీ కాకుండా బండెడు ఫైల్సు ఇంటికికూడా తెస్తాడు ఆ ఫైల్సు గుట్టలో మీనాక్షి అందం పరికించడానికి తీరిక యెక్కడిది? అందుకే యేమో మీనాక్షికూడా తాను అందంగా ఉండడానికి ప్రయత్నం చెయ్యదు. శుభ్రంగా తల దువ్వుకోవడం, పవుడరు రాసుకొని బొట్టుపెట్టు కొని శృంగారించుకోవడం ఇవేమీ తెలియవు. అందుచేత ఆవేళ పట్టుచీర కట్టుకొని బాగా ముస్తాబు చేసుకొని పైకి వచ్చేటప్పటికి మీనాక్షి పడుచుదనంతో తొలిసారి పరువం చూపుతూ వున్నట్టు కనిపించింది. ఆమె - ఆ చుట్టుప్రక్కల ఆరవవాళ్ళ యిండ్లకు పేరంటకానికి అదీ తిరిగి వచ్చింది నేను ఊరంతా సంచారంచేసి తిరిగి వచ్చాను ఆవేళ రాత్రి - బలవంతంమీద మణి దగ్గర కూర్చుని నాచేత కొన్ని ఆవడలు కొన్ని మామూలు మినపగారెలు తినిపించాడు ఎలాగో తిని - నిద్రకళ్ళతో అలాగే వెళ్ళి పడుకున్నాను.

మరునాడు వాళ్ళ యింట్లో భోజనం చెయ్యక తప్పదన్నాడు మణి. ఎందుకు శ్రమ అని తప్పించుకోబోయాను. చివరికి తప్పని సరి అయింది. ఆవేళ పులిహోర, చక్రపొంగలి, పాయసం బొబ్బట్లు ఇవన్నీవేసి భోజనం ఘనంగానే చేశాను సాయంకాలం ఫలహారం కూడా అక్కడే చెయ్యవలసిందని మణి ఆహ్వానించారు. నేను వద్దు అన్నాను. సాయంకాలం మార్వాడీ హల్వాలతో - పాలు త్రాగితే చాలు అన్నారు.

నేను మాటాడకుండా వెళ్ళిపోయాను. మణి ఆఫీసులో పనిచేసేది కాకుండా - ఢిల్లీలోనే ఒక పెద్ద మార్వాడీ వర్తకుడి యింట్లో లెక్కలు చూస్తూవుంటాడు. ఇన్‌కమ్‌టాక్సు ఎగగొట్టడానికి అయ్యరుకి తెలిసినన్ని ఉపాయాలు ఇంక యెవ్వళ్ళకూ తెలియదట. అందుకే - వాళ్ళు - మణిఅయ్యరుని నెత్తిమీదపెట్టి తీసుకొని వెళ్ళి అడిగినవి యిచ్చేవాళ్లు. ఆవేళ సాయంకాలం - అన్ని పెద్దపెట్టెలతో బొంబాయి హల్వా పంపించిందికూడా వాళ్ళే అదిగాక వాళ్ళ యింటికి ప్రత్యేకంగా అయ్యరును ఆహ్వానించారు మీనాక్షికూడా వెళ్ళవలసింది. చాదస్తంమూలన్ని మార్వాడీవాళ్ళయింట్లో భోజనం చెయ్యడానికి మీనాక్షికి యిష్టంలేదు. అదీగాక, దీపావళిపూట ఉన్నయింట్లో చక్కగా దీపాలు పెట్టుకోకుండా పరాయివాళ్ళ యింటికిపోయి విందారగించడం ఏమి లక్ష్మీకరం అని ఆమె సంశయం. ఇంటి నిండా మూడు గదులయెదటా చుట్టూ గోడల మీద దీపాలు పెట్టివేసింది. సుమారు శ వంద దీపాలకుపైగా ఉంటాయి. వీటి అన్నింటిలోనూ చమురుపోసి, ఒత్తులువేసి - వెలిగించుకొని పూజ పునస్కారం చేసుకొనిరావడానికి నేర్పుతోపాటు ఓర్పుకూడా కావాలి. మీనాక్షికి అలాంటి ఓర్పు ఎంతయినావుంది. పైగా దీపాలు అందివ్వడానికి దానికి నౌకరు కుర్రవాడు ఉండనే ఉన్నాడు.

నేను దీపావళి వేడుకలు చూడడానికి ముఖ్యమైన ప్రాంతాలన్నీ తిరిగి యింటికి చేరుకునే టప్పటికి పదిగంటలు దాటింది. మణిగారు ఇంకా రాలేదండీ అని అడిగాను. మీనాక్షి వీధులో వెలిగించిన దీపాలలో మళ్లాచమురుపోస్తూ - "ఇంకా రాలేదండి - ఆయన ఇపుడపుడేరారు: మార్వాడీ వాళ్ళపూజ - భోజనాలు అయేటప్పటికి అర్ధరాత్రి అవుతుంది" అని చెప్పింది.

నౌకరు కుర్రవాడు ఏడీ అంటే వాడు ఊరిలో సినిమా చూడటానికి పోయాడని చెప్పింది. నేను నా గదిలోకి వెళ్ళి ఎప్పటిలాగ తలుపు వేసుకొంటూ ఉండగా -

"ఫలహారం మీ గదిలోకి తెమ్మంటారా? బయట వసారాలో తింటారా" అని మీనాక్షి చమురుగిన్నెతో నిలుచుండి అడిగింది. నాకు ఆకలి లేదండి - అయినా నా గదిలోకి ఎందుకు, వసారాలోకి వస్తాను వడ్డించండి" అన్నాను,

మార్వాడీవాళ్ళు పంపిన హల్వాలు - పండ్లు, ఫలాలు ఇవన్నీ వడ్డించి పిలిచింది. నేను బట్టలు మార్చుకొని - పీటమీద కూర్చున్నాను. ఇంట్లో ఇంకెవ్వరూ లేరు, నేను - ఆమె ఒకరికొకరు ఒంటరిగా ఉండటం తలుచుకొని నా ఒళ్లు ఝల్లుమన్నది, నాకు మనస్సులో ఏదో భయంగా ఉంది అంతకు తప్ప - ఆమెనుచూచి మరొక భావన ఏమీ మనస్సులో కలగలేదు, పెట్టిన దీపాలలో చాల భాగం ఆరిపోయాయి, "ఇంకెందుకులెండి - దీపాలు రాత్రి అయిపోయింది గదా" అని నేను అన్నాను,

"ఏడాదికి ఒక్కసారికదా ఈవేళ అయినా పూర్తిగా వెలగనీయండి" అని ఆమె మళ్లీ ఆరిపోయిన దీపాలలో చమురువేసి వెలిగించింది. ఆ చుట్టుప్రక్కల యిళ్ళు అన్నిటికీ ఇదొక్క యిల్లే దీపాలు పూర్తిగా వెలుగుతూవున్న యిల్లు కావడంచేత ఎంతో శోభాయమానంగా ఉన్నది. ఆ దీపాలు అరటిచెట్లమధ్య మీనాక్షి లక్ష్మిలాగ,

కనిపిస్తోంది. పిన్నతీసుకాక, మీనాక్షి యీవేళ పట్టుచీర కట్టుకుంది. ఆవిడ వీధిలో ఒంటరి ఉండగా నేను తలుపులు వేసుకొని పడుకోవడం బాగుండదని చెప్పి నేనూ బయటే నిలుచున్నాను. 'టపాకాయలు కాలుస్తారా మీరు' అని ఆమె అడిగింది. టపాకాయలంటే నాకు తలనొప్పి వీటి ధ్వనినించి తప్పించుకోవాలనే దూరంగాపోయి తిరిగి వచ్చాను కాని వాటి ధ్వనులు ఇంకా మానలేదు. పటాసులు, జువ్వలు తూటాలూ, వెన్నముద్దలు, చిచ్చుబుడ్లు ఉరుములు మెరుపులూ కురుస్తూనే ఉన్నవి. మీనాక్షి కొన్ని బాణా సంచులు తెచ్చి నాముందు పెట్టింది.

మీరు వెలిగించండి అని నేను చెప్పాను. "నాకు భయం బాబు!" అని చిరునవ్వు ఒలికించింది. "మతాబాలు కాకరపువ్వొత్తులూ వీటికి భయమా" అన్నాను. అని నేనే వెలిగిస్తాను అని వొకటి ఒకటి తీసి వెలిగించింది, ముత్యాల మతాబాల్లోంచి, ముద్దముద్దుగా ముత్యాలు పడుతూ ఉంటే మీనాక్షిముఖం ఆ వెలుగులో మెరసిపోతూవుంది. ఒక్కొక్క మెరుపుకి ఒక్కొక్క నవ్వు. అదొక ఆనందం ఆ సుకుమార హృదయానికి. ఈ చిచ్చుబుడ్లు, పటాసులూ, కాల్చిపెట్టండి అని అడిగింది. నేను సీమ టపాకాయల పెట్టెలు రెండు వెలిగించాను. బయట నాలుగు చిచ్చుబుడ్లు బారుగాపెట్టి వెలిగించాను ఆ చిచ్చుబుడ్ల వెలుతురు వెనక నేను నిలబడితే పెద్దహీరోలాగు కనిపించానో ఏమిటో 'మరో నాలుగుకూడా ఉన్నవి అవికూడా కాల్చివెయ్యండి, అంది, నేనే కాల్చకుండా - 'అవి మీవారు కాలుస్తారు లెండి' అన్నాను,

'అబ్బో! మా ఆయనకు నాకంటె భయం' అంది. 'అయితే ఎందుకు కొన్నారు?' అన్నాను

"ఏదో నేనే కాల్చుకుంటానని ఆయన కొన్నారు" అని మీనాక్షి సమాధానం చెప్పింది.

"అయితే ఏంలెండి! ఆయన మొదట నేనే కాలుస్తాను లెండి దాచండి" అని చెప్పి పంపించివేశాను. పెరటిలో గోడలమీద దీపాలు చూడడానికి ఆమె లోపలికి వెళ్ళింది. నేను వీధిలోనే వుండి చూస్తున్నాను. వీధి సందడి అంతా తగ్గిపోయింది. ఎవరింట్లోకి వాళ్ళు వెళ్ళిపోయారు మా ప్రక్క రెండు యిళ్ళవాళ్లు ముందే నిద్రపోయారు.

నేను ఏమిలేని ఆకాశప్రదేశంకేసి, దీపాలకేసి చూస్తున్నాను, మా ఆవిడ ఖులాసాగా వాళ్ళ ఊరిలో దీపాలు పెట్టుకొని టపాకాయలు కాలుస్తూ ఉంటుంది! తలుచుకొంటున్నాను, పెరటిలోంచి కెవ్వుమని పెద్దకేక వినిపించింది. చటుక్కున లోపలికి పరుగెత్తాను. మీనాక్షి రవిక దీపం చివర అంటుకొని కేకవేసింది. వెంటనే ఆ కాలినచోట దులిపివేశాను ఇంతలో-స్పృహ లేకుండా పడిపోయింది. ఆమెకు తరుచువచ్చే హిస్టీరియాఫిట్టు జ్ఞాపకం వచ్చింది. ముఖంమీద నీళ్లుజల్లి - రెండు చేతులతోనూ ఎత్తుకొని ఆమె పరుపుమీద పడుకోబెట్టాను నిజంగా అది ఫిట్టుకాదు, రవిక కాలినదన్న భయంచేత స్పృహ తప్పి పడిపోయింది, పొయ్యిమీదవున్న వేడి పాలుతీసి యిచ్చాను. ఆమె కన్నులు తెరచి పాలు తాగింది. "మీ వారిని టెలిఫోన్‌చేసి పిలవనా?" అని మీనాక్షిని అడిగాను. "ఆయన వచ్చిమాత్రం ఏం చేస్తారు?-మీరు వెళ్తే నాకు మరీ భయం-ఫిట్సు వస్తుందేమో ఉండండి" అని బ్రతిమాలింది.

సరే అని వుండిపోయాను,

కాలిన రవిక చేతితో నలిపి మంట ఆర్పివేశాను కాని ఎక్కడ కాలిందో చూడలేదు. అది చాల సున్నితమైన భాగాలు. చేతివెనుక ఒక పొక్కు వచ్చింది. వక్షస్థలంపైన ఒక పొక్కు వచ్చింది. కొబ్బరినూనె సున్నపునీళ్లు కలిపి నవనీతం చేస్తారు అది కాలినపొక్కులకు

తలవదనం చేస్తుంది. వెంటనే ఆ నవనీతం తయారుచేసి తీసుకొని వచ్చాను,

"మీరు రాసుకుంటారా" అని అడిగాను "నా చెయ్యి పైకి తియ్యలేకపోతున్నాను" అంది. ప్రక్కనున్న ఆవిడను పిలవమంటారా అన్నాను. ఆ హిందూస్థానీవాళ్ళు ఇప్పుడేమి వస్తారు అర్ధరాత్రివేళ అని ఊరుకుంది.

రవిక తీసివేస్తే వీలుగా ఉంటుందేమో తీస్తారా అన్నాను. అది తీయడానికికూడా చెయ్యి రావడంలేదు అన్నది.

పరవాలేదు మీరు తియ్యండి అంది మీనాక్షి కొంటెచూపు చూస్తూ.

అప్పటికి ఇంకా నాకు ఆవిడ దెబ్బలమీదనే దృష్టివుంది. ఒక కురుపు కట్టువిప్పినట్టు - ఆమె రవికముడి విప్పాను. జాగ్రత్తగా భుజాలు పట్టుకుని - రవిక తొలగించాను ఈ నవనీతం చేతిమీద పూశాను, తరవాత రొమ్ము పైభాగంమీద పూశాను. ఇదంతా ఒక డాక్టరు ఆపరేషన్ చేస్తున్నట్టు చేశాను. నా యెదుట వున్నది ఒక స్త్రీ అని, ఆమె పడుచుదనంలో వున్న పరువానికివచ్చిన ఒంటరిగావున్న అందగత్తె అని తోచలేదు, నా చేతులు చల్లగా ఆమె ఒళ్లు తాకుతూవుండడం చూడగానే ఏదో ఒక విద్యుచ్ఛక్తి ప్రవహించినట్టయింది, నాలోనూ ఏదో కొత్త చైతన్యం కలిగింది. ఆమె రెండు చేతులూ పైకి యెత్తి నా ముఖాన్ని పట్టుకొని ముందుకు తీసుకొన్నది. ఆమె పెదవులు నా బుగ్గలను రాసుకున్నట్టయింది, నేను ముందుకి వంగాను. ఆమె శరీరం అంతకీ అందమైనవి ఆ మెరిసేకళ్లు, ఎంత తెలివి, ఎంత ఓర్పు - ఎంత చురుకుదనం. తటాలున ఆ కన్నులను నా పెదవులు స్పృశించాయి. ఆమె యింకా నన్ను దగ్గరగా చేర్చుకున్నది. ఆ మంచంమీద - తలగడలు మూడూ యెత్తుగా చేర్చివేసి - ఆ తలగడలకు ఆనించి ఆమెకు చికిత్స చెయ్యాలని నా వుద్దేశ్యం - ఇంతలో తలవని తలంపుగా మా యిద్దరిలోనూ ఇదివరకు అనుకోని కొత్తకోరికలు మేలుకొన్నాయి వులుకులేదు - పలుకులేదు నా చేతులతో ఆమె భుజాలు - కాలినభాగాలు చల్లగా తాకుతూనే వున్నాను ఇదివరకు ఎన్నడూ ఆమెతో మేలుకొనని కొత్త వుత్తేజం ఆవేశించినట్టు సంతోషంగా ఆనందంగా పరవశంతో నన్ను హత్తుకున్నది ఆ తలగడలపైన వాచుకున్న ముఖంమీద మన్నని బుగ్గలు ఆనిన తర్వాత క్రింద వంపులుతిరిగిన మెడ ఎంతో ముద్దుగా వుంది. అక్కడ నా పెదవులు ఏమి చేశాయో! క్రమేపీ భుజాలూ ఇతర వంపులూ నా పెదవులకు కొత్త అందాలు వికసింపచేస్తున్నాయి, రవిక తొలగించిన ఆ వక్షస్థలంమీద కప్పిన పట్టుచీర నీలి పైట దానంతట అదే జారిపోయింది,

మీనాక్షి ఎంత అందమైన మనిషి అన్నాళ్ళూ ఆ అందం అడవికాచిన వెన్నెల అయిపోయింది. అది గమనించినవాళ్లే లేకపోయారు.

దీపశిఖలు స్పృశించిన అమృదువైన ప్రదేశాలు చేతితో తాకితే మరింత గాయపడతాయని నా పెదవులతోనూ నాలుకతోనూ తాకి ఓదార్చాను. చంటి పాపలాగ అయిపోయాను. ఆ ఒడిలో యిమిడిపోయాను.

ఆమె ఆనందానికి మేరలేదు. ఆమె శరీరం ప్రతి అవయవమూ నా స్పర్శకు దీర్ఘనిద్రలోంచి మేల్కొన్నట్టు వచ్చి బదులు పలికింది. అవయవానికి అవయవం అందానికి అందం వంపుకివంపు శరీరానికి శరీరం కలిసిపోయాయి. నిజానికి మేనులోమేను ఏకమై స్త్రీ పురుషులు అనుభవించే

ఖండానికి ఈ విశాల విశ్వంలో ఏదైనా సమానం అవుతుందా అనిపించింది. అలాంటి అనుభవం మాకిద్దరికీ క్రొత్తే.

అలాగమేము ఎంతసేపు వున్నామో! చటుక్కున కారు వచ్చిన చప్పుడయింది. మణిఅయ్యరుని దిగవిడచడానికి మాజ్యాడీల కారువచ్చింది.

అతను దిగాడు

నేను ఎదురేగి, అతని భార్య రవిక విప్పంటు కోవడం పట్టురావడం మొదలయిన సంగతులన్నీ చెప్పాను. అతడింతో ఆనందించి 'రొంబధ్యాంక్సు' అన్నాడు

ఇది జరిగిన నాలుగుమాసాలకే నాకు ఢిల్లీ మంచి బదిలీ అయిపోయింది.

మావాళ్లు ఢిల్లీ రాకుండానే చిన్నగా దేశంవించి మద్రాసు వచ్చి కలుసుకున్నారు.

దీపావళి యింక నాలుగుదినాలుంది అనగా మణిఅయ్యరు పుత్రుడి నామకరణ మహోత్సవం చేస్తూ ఉన్నట్టు వుత్తరం వచ్చింది. నేను ఏం చెయ్యడానికీ తోచక దీపావళికి మణి దంపతులిద్దరికీ అభివందనాలు మాత్రం పంపించాను.

'అప్పు' ఈ పరిగతి ఎలా గ్రహించాడో కాని దీపావళి అభివందనాలు నీకా, మణికా అని ప్రశ్నిస్తూ వ్రాశాడు.

★


పాండియన్ ఇన్స్యూరెన్సు

కంపెనీ, లిమిటెడ్.

(ఇండియాలో స్థాపితము: 1933)

ఉన్నత సేవ చేయుచున్నది

అగ్ని, నావిక, మోటారు, ప్రమాదముల భీమా

మొదలగు భీమాలను నిర్వహించుచును.

మొత్తం ఆస్తులు రూ. 76,00,000 దాటినవి

హెడ్డాఫీసు . మధుర

బ్రాంచీలు: బొంబాయి, అహమ్మదాబాదు, కలకత్తా, నాగపూరు

ప్రిన్సిపల్ ఏజంట్లు. మెసర్సు ఏ. & ఎఫ్. హార్వీ లిమిటెడ్ మధుర

మెసర్సు కె. ఎం. ఎస్. లక్ష్మణయ్యర్ అండు సన్సు లిమిటెడ్ మధుర

మధుర, తిండివనం, మద్రాసు, నగరి, బెజవాడ, కాకినాడ, విజయనగరం పేట.